



## కారు బోల్తా ఇద్దరికి గాయాలు

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 24 మంగళవారం సంపుటి : 28 సంచిక : 301

# గత ప్రభుత్వ తప్పిదాలను సరి దిద్దేందుకే రెవెన్యూ సదస్సులు






### - ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 23):

గత ప్రభుత్వ రెవిన్యూ తప్పిదాలను సరి దిద్దడమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మండలం లోని గోగులదిన్నె గ్రామంలో రెవిన్యూ సదస్సులో పాల్గొన్న ఆయన ప్రజల నుండి అర్జీలను తీసుకొని కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా కందుల మాట్లాడుతూ గత వైసిపి పాలనలో రెవిన్యూశాఖలో జరిగిన తప్పులను సరి చేయడానికి సి.యం నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు, మంత్రి నారా లోకేష్ బాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఆలోచించి ఈ రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల నుండి స్వీకరించిన అర్జీలలో కొన్నిటికి తక్షణ పరిష్కారం చూపిస్తామని, కొన్నిటికి 45 రోజులలో రెవిన్యూ అధికారులు ఎంక్వయిరీ చేసి పరిష్కారం చూపిస్తారని అన్నారు. ప్రజలు వందల్లో అర్జీలను ఇస్తున్నారని గత వైసిపి నాయకులు చేసిన భూమాయలకు ఇంతకంటే రుజువేం కావాలని ప్రశ్నించారు. ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని అన్నారు. ఒక్క గోగులదిన్నె గ్రామంలోనే వందల అర్జీలు వస్తున్నాయని ముఖ్యంగా నియోజకవర్గంలోని మార్కాపురం మండలంలో ఎక్కువ అర్జీలు వస్తున్నాయని, దీన్ని బట్టి మార్కాపురం మండలంలో అధికంగా సమస్యలు ఉన్నట్లు తెలుస్తోందని అన్నారు. గత వైసిపి పాలకులు ప్రజల సమస్యలను పక్కనపెట్టి సంపాదన పైనే దృష్టి పెట్టారని దాని ఫలితమే వైసిపి ఘోర ఓటమి అని అన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి అయిందని గత ముఖ్యమంత్రి ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని గుర్తుచేశారు. ఈప్రాజెక్టు పూర్తి కావాలంటే దాదాపు 2 వేల కోట్లు రూపాయలు అవసరమని, ఇప్పటి నుండి 24 గంటలు కష్టపడ్డా ప్రాజెక్టు పూర్తికి రెండు సంవత్సరాలు పడుతుందని చెప్పారు. ఏ విధంగా ప్రాజెక్టు పూర్తయిందని, గత ముఖ్యమంత్రి ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని ఎద్దేవా చేశారు. ప్రజలు ఏమి అమాయకులు కారని, అందుకే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని చురకలు అంటించారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు అబద్ధాలు మాని ప్రజలకు నిజం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చిరంజీవి, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, సర్వేయర్ సంజీవయ్య, గ్రామ రెవిన్యూ అధికారి మల్లీశ్వరి, వీఆర్ఏ చలమయ్య, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి. రామాంజులరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, కె.కొత్తపల్లి సర్పంచ్ మట్టం వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు మద్దిరెడ్డి కాశిరెడ్డి,అమూల్ కృష్ణారెడ్డి, బొమ్మిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, తంగిరాల వెంకట రెడ్డి,రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## సిద్ధినాయన పల్లి లో క్షుద్ర పూజలు కలకలం

### - భయపడాల్సిన అవసరం లేదన్న పోలీసులు





అగ్ని న్యూస్, పెద్దారవీడు (డిసెంబర్ 23):

సిద్ధి నాయన పల్లి గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రామాలయం సమీపమున ముగ్గు వేసి క్షుద్ర పూజలు నిర్వహించారు. దీని గురించి సోషల్ మీడియాలో వచ్చిన సమాచారాన్ని తెలుసుకున్న

2లో

## మున్సిపాలిటీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 23):

మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మార్కాపురం పురపాలక సంఘంలో పనిచేస్తున్న సుమారు 200 మంది పారిశుధ్య కార్మికులకు, మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు దుస్తులు పంపిణీ చేశారు. మాజీ ఎమ్యెల్యే, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త, వైసీపీ రాష్ట్ర నాయకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సౌజన్యంతో ఈ దుస్తులను అందజేశామని ఆయన చెప్పారు. ఈ

2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth

24 మంగళవారం , డిసెంబర్ 2024

# కారు బోల్తా ఇద్దరికి గాయాలు

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,కంభం (డిసెంబర్ 23): అమరావతి జాతీయ రహదారిపై సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. కారు నంద్యాల నుంచి కావలికి వెలుతుంది. మార్గమధ్యంలో కంభం అమరావతి రహదారి దగ్గర గల పాలిటెక్నిక్ కాలేజీ వద్ద అదుపుతప్పి బోల్తా పడడంతో కారు ముందు భాగం ధ్వంసం అయింది. కారు డ్రైవర్ కు,కారులో ఉన్న మరో వ్యక్తికి గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారు బోల్తా పడ్డ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మున్సిపాలిటీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే అన్నా

**మొదటి పేజి తరువాయి**

సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్న జగనన్న ప్రజల ఆశీస్సులు, భగవంతుని దయతో వందేళ్లు వర్ధిల్లుతారాని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎయంసీ డైరెక్టర్ బూదాల సతీష్, 5 వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాసులు,మార్కాపురం పట్టణ పరిధిలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సిద్ధినాయన పల్లి లో క్షుద్ర పూజలు కలకలం

**మొదటి పేజి తరువాయి**

ఏఎస్ఐ సుబ్బయ్య, సిబ్బంది సిద్ధినాయన పల్లి గ్రామానికి వెళ్ళి అక్కడి ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇవన్నీ మూఢ నమ్మకాలని, వీటి గురించి భయపడాల్సిన పనిలేదని ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలో సంచరించినట్లు తెలిస్తే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సోమవారం నుండి రాత్రిపూట గస్తీని సిద్ధినాయుని పల్లి గ్రామానికి కూడా పంపిస్తామని, ప్రజలు ఎవరు భయపడాల్సిన పనిలేదని.. వారికి ధైర్యం చెప్పి మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు






# క్రిస్మస్ సందర్భంగా పాస్టర్లకు దుస్తులు పంపిణీ

అగ్నిన్యూస్,మార్కాపురం(డిసెంబర్23):

ఎన్ ఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అధ్యక్షులు నాదెళ్ల సుబ్రహ్మణ్యం, వారి కుమారుడు చంద్రమౌళిల సౌజన్యంతో క్రిస్మస్ సందర్భంగా 100 మంది పాస్టర్లకు దుస్తులను పంపిణీ చేశారు. పట్టణంలోని మెయిన్ బజార్ లో గల ఎన్ ఎస్ కార్యాలయంలో దుస్తులను,ఎన్ ఎస్ కార్యాలయం మేనేజర్ పూసల గాలయ్య,ఖమర్‌లు పంపిణీ చేశారు.

# రద్దు చేసిన మెడికల్ కళాశాల నిర్మాణాన్ని కొనసాగించాలి

### - సబ్ కలెక్టర్'కు వినతి పత్రం అందచేసిన పరిరక్షణ సమితి



అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 23):

జిల్లాలోని వెనుకబడిన పశ్చిమ ప్రకాశం మార్కాపురంలో గత ప్రభుత్వం ఏర్పాటు చేసి నిర్మాణం కొనసాగిన మెడికల్ కళాశాలను రద్దు చేసి, ప్రైవేట్ భాగస్వామ్యం లో ఏర్పాటు చేయాలని చూస్తున్న ఎన్డీఏ ప్రభుత్వ చర్యలు మంచిది కాదని మార్కాపురం మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ నాయకులు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మార్కాపురం రెవిన్యూ డివిజన్ ప్రాంతమైన గిద్దలూరు, ఎర్రగొండపాలెం మార్కాపురం నియోజకవర్గాలలో అత్యధికంగా చెంచు గిరిజనులు, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు వైద్యానికి నోచుకోక ఇబ్బందులు పడే ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి పూర్తి కావస్తున్న నూతన మెడికల్ కళాశాలను రద్దు చేసి ప్రజల ఆశలపై నీళ్లు చల్లడం మంచిది కాదని వారు తమ వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రజల కనీస అవసరమైన వైద్య విద్య, ఆరోగ్యం కు సంబంధించిన ఈ మెడికల్ కళాశాల నిర్మాణానికి కొద్ది పాటు నిధులు ఇస్తే పూర్తవుతుందని, ఈ విద్యా సంవత్సరం నుండి మెడికల్ కళాశాల కొనసాగాల్సి ఉండగా రద్దుచేసి మెడికల్ కళాశాలకు నియమించిన ప్రొఫెసర్లు, అధ్యాపక డాక్టర్లను, సిబ్బందిని వెనక్కి పంపేయడం మంచిది కాదని అన్నారు. ప్రస్తుతం ఉన్న జిల్లా ప్రభుత్వ సర్వ జన ఆసుపత్రిలో ఓపీల సంఖ్య విపరీతంగా పెరిగిందని దీనిని దృష్టిలో ఉంచుకొని మెడికల్ కళాశాల ఆవశ్యకతను గుర్తెరిగి రద్దయిన మెడికల్ కళాశాలను పున ప్రారంభించాలని, ప్రభుత్వమే ఆధ్వర్యంలోనే నిర్వహించాలని, నియమించిన డాక్టర్లను కొనసాగించాలని, మెడికల్ కాలేజి నిర్మాణానికి తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వారు తమ వినతి పత్రంలో పేర్కొన్నారు.లేనిచో మెడికల్ కళాశాలను వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తూ తమ ఆందోళన ఉధృతం చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ కన్వీనర్ అందె నాసరయ్య, కోకన్వీనర్ డీకేఎం రఫీ, కమిటీ సభ్యులు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు వి.సుదర్శన్, ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ రజాక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ రెహెనా భాన్, సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య, ఏఐటీయుసీ నాయకులు షేక్ కాసిం, జవ్వాజి రాజు, ఎంపీజే నాయకులు షేక్ అబ్దుల్ రసూల్, షేక్ నాగూర్ మీరావలి, మస్తాన్ వలి, జె.నాగరాజు టి.ఎస్.రత్నం తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పెదారికట్లలో రెవెన్యూ గ్రామ సభ



అగ్నిన్యూస్,కొనకనమిట్ల(డిసెంబర్23):

మండలంలోని పెదారికట్ల గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు, గ్రామసభ జరిగింది. ఈ గ్రామ సభకు పెదరికట్ల టిడిపి నాయకులు బాపతి కృష్ణారెడ్డి, మూలే చెన్నారెడ్డి, రాజాల నిమ్మారెడ్డి, మండల నాయకులు తాటిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి కుందూరు కాశిరెడ్డి, కనకం నరసింహారావు, తహసిల్దార్ ఆవుల సురేష్, ఆర్ ఐ మహాదేవరెడ్డి, వీఆర్వోలు ఎం ఎన్ వి దిలీప్ కుమార్, రమేష్, జానయ్య, వి వి సుబ్బరెడ్డి ,రాణా ప్రతాప్ రెడ్డి, సర్వేయలు ఎర్రబల్లి రవితేజ, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు. రెవెన్యూ సమస్యలు తెలుసుకుని నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించే దిశగా పని చేస్తామని తహశీల్దార్ సురేష్ తెలిపారు.

## ఉపాధి పనులను సక్రమంగా నిర్వహించాలి - ఎంపీడీవో



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్ 23):

నిబంధనలకు అనుగుణంగా ఉపాధిపనులను సక్రమంగా నిర్వహించేలా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని మండల ఎంపీడీవో బి శ్రీనివాసులు కోరారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కార్యాలయంలో సంబంధిత ఎన్ఆర్ఈజీఎస్ అధికారులు సిబ్బందితో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకం పనులను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఎటువంటి అవకతవకలు లేకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టనున్న పనులను సక్రమంగా చేపట్టేలా చేయవలసిన బాధ్యత సంబంధిత సిబ్బందిపై ఉందన్నారు.ఇటువంటి అవకతవకలకు పాల్పడినటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు అనుకూలంగా విధులు నిర్వహించాలని తప్పులకు పాల్పడితే అటువంటివారు ఇబ్బందులు పడవలసి వస్తుందని ఆయన అన్నారు. అధికారులకు తగు సూచనలు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఓ శైలజ, టి ఏ లు గౌసియా లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సహాయకులకు అవగాహన కార్యక్రమం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్ 23): ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో యర్రగొండపాలెం వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో ఉన్న రైతు సేవా కేంద్రంలో ఉద్యాన శాఖ డిజిటల్ గ్రీన్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ- మిర్చి 2.0 అనే ప్రాజెక్ట్ గురించి యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల మండలాల్లో ఆర్.ఎస్.కే లలో పనిచేసే గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి పి.ఆదిరెడ్డి మాట్లాడుతూ మిరప రైతులకు సాంకేతిక సలహాలు వారికి అర్థమయ్యే భాషలో వీడియోలు రూపంలో అందించాలని ఉద్యాన శాఖ డిజిటల్ గ్రీన్ అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని ఈ-మిర్చ 2.0 అనే ప్రాజెక్టును మన జిల్లాలో చేపట్టినట్టు తెలిపారు.హా కొత్తగా ఫార్మర్.చాట్ అనే అప్లికేషన్ ని తయారు చేశారని దాని గురించి సోమవారం అవగాహన కోసం ఈ కార్యక్రమం చేపట్టారని తెలిపారు. ఆర్బికేలలో పనిచేసే సిబ్బంది ఈ అప్లికేషన్ గురించి రైతులకు అవగాహన కలిగించాలని తద్వారా రైతులు సులువుగా వారి యొక్క సెల్ ఫోన్ ద్వారా మిరప పంటకు సంబంధించిన ఆధునిక సాంకేతిక సమాచారాన్ని మొత్తం ఎప్పటికప్పుడు చూసుకోవచ్చని, వాటిని పాటించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.అలాగే ఈ ప్రాజెక్టు ద్వారా మిరప పంట నాణ్యతను కూడా పెంచి రైతులకు మంచి మార్కెటింగ్ అవకాశాలను కూడా అందించాలనే లక్ష్యంతో ఉద్యాన శాఖ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం వ్యవసాయ అధికారి కె.వి.శేషారెడ్డి మాట్లాడుతూ రైతులు వారి యొక్క సందేహాలను ఫోన్లో చెప్పడం ద్వారా తగిన సమాధానాలు పొందవచ్చని ఇది చాలా సులభంగా వాడుకునే విధంగా తయారు చేశారని ఈ అవకాశాన్ని మన ఆర్బీకే లో పనిచేసే సిబ్బంది ప్రత్తి, మిరప రైతుకు చేరవేయాలని తద్వారా రైతులకు మంచి నాణ్యత కలిగిన మిరప పండించే విధంగా మనం సహాయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ గ్రీన్ సంస్థ మేనేజర్ కమలాకర్ మాట్లాడుతూ ఈ- మిర్చ 2.0 ప్రాజెక్టు రూపకల్పన, సెల్ఫోన్ ద్వారా రైతులు ఎలా ఈ యాప్ ను వాడుకోవాలో వివరించారు. ముందు ఈ యాప్ ద్వారా రైతులు కోరినటువంటి విధంగా మార్పులు చేసి వంచి పరిజ్ఞానాన్ని వారికి అందిస్తామని రైతులు వారి యొక్క మొబైల్ ఫోన్లోనే వారికి కావలసిన సమాచారం మాట్లాడడం ద్వారా అడగవచ్చు అని వెంటనే ఆ సమాచారం అంతా వారి మొబైల్ ఫోన్లో ప్రత్యక్షమవుతుందని తెలిపారు. ఇటువంటి పరిజ్ఞానం మొట్టమొదటిసారిగా అందిస్తున్నామని ఈ కార్యక్రమానికి తోడ్పాటు అందిస్తున్నటువంటి ఉద్యాన శాఖ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల వ్యవసాయ అధికారి జవహర్ నాయక్ మాట్లాడుతూ రబీ సీజన్లో పండించే పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. ఆర్.ఎస్.కే సిబ్బంది అందరూ టెక్నాలజీ ని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలని తెలిపారు. తద్వారా రైతులకు మంచి సర్వీస్ అందించాలని సూచించారు. పంటకోత ప్రయోగాలు చాలా జాగ్రత్తగా నిర్వహించాలని, దాని ఆధారంగా రైతులకు ఇన్సూరెన్స్ వస్తుంది కాబట్టి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లల చెరువు మండల ఇంచార్జి వ్యవసాయ అధికారి ఎల్ . మాల్యాద్రి, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

## అన్నక్యాంటిన్ లోని దివంగత నేత ఎన్టీఆర్ ఫొటోకు నమస్కరించి కృతజ్ఞతలు తెలిపిన వృద్ధుడు



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 23):

పట్టణం లోని అన్నా క్యాంటీన్ వద్ద ఓ అరుదైన సంఘటన చోటుచేసుకుంది. అన్నా క్యాంటీన్ లో ఆహారాన్ని తినేందుకు వచ్చిన ఓ వృద్ధుడు భోజనం చేసిన అనంతరం దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, చంద్రబాబు చిత్రపటాలను చూసి కృతజ్ఞత భావంతో వారికి నమస్కరించి ఆనందంతో పొంగిపోయాడు.అన్నా క్యాంటీన్ల ద్వారా పేదల కడుపు నింపడంపై ఆ వృద్ధుడు ఆనందం వ్యక్తం చేశాడు. దీనిబట్టే తెలుస్తుంది రాష్ట్రంలో ఎంతమంది పేదలకు అన్నా క్యాంటీన్లు కడుపు నింపుతుందో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
24 మంగళవారం , డిసెంబర్ 2024

# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులు డాక్టర్ పిచ్చయ్య కు ఘన సన్మానం





అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 23):

మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పొదిలికొండ పల్లెలో హిందీ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ల చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని శాఖా గ్రంథాలయం వారి ఆధ్వర్యంలో సోమవారం నాడు ఆత్మీయ అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రవీంద్రారెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పిచ్చయ్య చేసిన సేవలు అభినందనీయమని ప్రశంసించారు. ముఖ్య అతిథిగా హాజరైన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు స్వరూపారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల బంగారు భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు గురువులు ఏనలేని కృషి చేస్తున్నారని, డాక్టర్ మొర్రి పిచ్చయ్య విశాల హృదయంతో యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్థాపించి తద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ మంచికి మారు పేరుగా,తన ఉద్యోగ భాద్యతలను అంకితభావంతో నిర్వర్తిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. సన్మాన గ్రహీత మొర్రి. పిచ్చయ్య మాట్లాడుతూ శాఖా గ్రంథాలయంనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు దుశ్శాలువాలతో, పూల మాలలతో,పుష్ప గుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు ప్రసన్న కుమారి, పాతాళ నాగేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ శివాపురం ఆంజనేయులు,యోగా గురువు నారాయణరెడ్డి,రామిరెడ్డి, రంగయ్య,ఓబులేసు, నర్సిరెడ్డి, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప విద్యాశాఖ అధికారి కూడా...

పాఠశాల తనిఖీ కోసం వచ్చిన మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి శామ్యూల్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి. పిచ్చయ్యను అభినందించి దుశ్శాలువతో సన్మానించారు. తదుపరి పాఠశాలను పర్యవేక్షించి 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు రాయడంలో మెలకువలను, చదవాల్సిన అంశాలను అవగాహన పరిచారు. ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధికి తీసుకోవాలసిన చర్యలను చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# అమిత్ షా ను మంత్రి వర్గం నుండి ఉద్వాసన పలకాలి



- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైద

అగ్ని న్యూస్,ఒంగోలు (డిసెంబర్ 23):

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను ఇటీవల కాలంలో రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేసి అగౌరపరిచి నందుకు నిరసనగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేతృత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించి అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ దేశంలోనే అత్యున్నత ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని భారత జాతికి అంకితం చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవహేళన చేస్తూ, అవమానపరు స్తూ ఆధునిక ప్రజాస్వామ్య దేవాలయమైన పార్లమెంట్ సాక్షిగా రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడటం దుర్మార్గమైన చర్యని ఆయన్ని వెంటనే కేంద్ర మంత్రివర్గం నుండి తప్పించాలని అలాగే రాహుల్ గాంధీ మీద అక్రమ కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని సైదా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సతీష్,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి రవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మన్నం ప్రసన్నరాజు, పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది గోరంట్ల కోటేశ్వరరావు, పొదిలి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముల్లా జిల్లాని, జిల్లా మైనార్టీ నాయకులు షేక్ నాయబ్ రసూల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతురాజు, కే నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# క్రీస్తు బోధనలను అనుసరించాలి

- ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్ 23):

క్రీస్తు బోధనలను ప్రతి ఒక్కరు ఆలోచించాలని వాటిని అనుసరించాలని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ కోరారు. సోమవారం ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీస్తు బోధనలను అనుసరించాలని కోరారు. ప్రపంచానికి క్రీస్తు బోధించిన బోధన ఒకటి మాత్రమే అని అందరం సమానమే అంటూ ప్రతి ఒక్కరు ఇతరుల పట్ల సమానత్వం పాటిస్తూ వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేసే విధంగా జీవితం కొనసాగించాలని ఆయన కోరారు. అనంతరం నియోజకవర్గం ప్రజలంతా ఆనందోత్సాహాలతో సుఖసంతోషాలతో క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకోవాలని ఆకాంక్షించారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కృష్ణ వేణి, యాపిల్ పాఠశాలల్లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 23): మండలంలోని క్రిష్ణవేణీ, యాపిల్ పాఠశాలల్లో గణిత దినోత్సవ వేడుకలు పురస్కరించుకుని శ్రీ శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రిన్సిపల్స్ కృష్ణా నాయక్, బాపూజీ ల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో యం ఇ ఓ లు ఆంజనేయులు,మల్లూ నాయక్ లు ముఖ్య అతిధులుగా హాజరై కార్యక్రమాలు ప్రారంభించారు. ముందుగా శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ తమిళనాట జన్మించి భారతదేశానికి ఎంతో ప్రతిష్ట చేకూర్చిన గణిత మేధావి అనీ, 20 వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గొప్ప గణిత మేధావుల లో ఒకరనీ ,గణిత శాస్త్రములో ఆర్యభట్ట, భాస్కరాచార్యులు తరువాత భారత దేశానికి గొప్ప పేరు తెచ్చిన మేధావి మన శ్రీనివాస రామానుజన్ అనీ అటువంటి మేధావిని స్మరించుకుని ,ఆయన జయంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్రను తెలుసుకోవడం , విద్యార్థులకు తెలియచేయటం మన విధి అనీ అనీ తెలిపారు.మరో యంఇఓ మల్లూ నాయక్ మాట్లాడుతూ 2012 సంవత్సరంలో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ రామానుజన్ పుట్టినరోజు డిసెంబర్ 22 ను జాతీయ గణిత దినోత్సవం గా ప్రకటించారన్నారు.యంఇఓ లు మాట్లాడుతూ ఇది చాలా మంచి కార్యక్రమం అనీ విద్యార్థి దశ నుండే ఇలాంటి కార్యక్రమాలు చేయటంతో వారిలో ఆలోచనా విధానంలో మార్పులతో శాస్త్రీయ దృకృథం పెంపొందించ బడుతుందనీ క్రిష్ణానాయక్ , బాపూజీ సిబ్బంది ని అభినందించారు.విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు ఆలోచింప జేసేవిధంగా వున్నాయనీ , నిన్న జరగాల్సి వున్నప్పటికీ సెలవు కారణంగా నేడు ప్రత్యేకించి నిర్వహించినందులకు హెచ్ యం ల ని,ఉపాధ్యాయులను అభినందించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు యంఇఓ లు బహుమతులు అందజేశారు. మండలంలోని అన్ని పాఠశాలల వారు గణిత దినోత్సవం వేడుకలు నేడు నిర్వహించి నందులకు ప్రధానోపాధ్యాయులు, గణిత ఉపాధ్యాయులను ప్రత్యేకించి యంఇఓలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సుఖ సంతోషాలతో పర్వదినాన్ని జరుపుకోవాలి

### ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్23):

నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకోవాలని ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు ఆకాంక్షించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలంతా క్రీస్తు చూపిన మార్గంలో నడవాలని క్రైస్తవ సోదరులంతా క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని ఆయన కోరారు. స్వేచ్ఛ, సమానత్వం, శాంతి మార్గంలో సోదరులంతా నడుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.



# రైతు గొప్పతనం వివరించిన విద్యార్థులు



అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 23):

రైతు బాగుంటేనే మనకు తిండి దొరుకుతుంది అని, రైతు కష్టం గురించి విద్యార్థులు అద్భుతంగా వివరించారు. పట్టణంలోని వాసవి విద్యానికేతన్ లో సోమ వారం రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతు రైతు కూలీలు గా కనిపించి పంటల గురించి,పంటల ఉత్పత్తి గురించి వివరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్, ప్రిన్సిపల్ కందెపు రంగయ్య మాట్లాడుతూ విద్యార్థులకు, రైతుల గురించి అవగాహన అవసరం అని,ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.ఏఓ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు రైతులకు సంబందించిన స్కిట్ ప్రదర్శించారు. మరి కొంత మంది విద్యార్థులు నృత్య రూపంలో రైతులు పడే భాధలు, దళారుల వల్ల నష్టపోతున్న సంఘటనలు కళ్ళకు కట్టినట్టు చూపించారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా రైతులు పడే కష్టాలు, ఆహారాన్ని వృదా చేసే వారికి కనువిప్పుగా ఉంటాయని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ రంగయ్య, ఏఓ రంజిత్ లు స్కిట్ లు, నృత్యాలను వేయించిన ఉపాధ్యాయులను కొనియాడారు.

# యువజన విభాగం అధ్యక్షుడి గా అవకాశం కల్పించండి

**- ఎమ్మెల్యేను కోరిన వైవీ నారాయణ రెడ్డి**



అగ్ని న్యూస్,పెద్దారవీడు (డిసెంబర్ 23):

మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షులుగా తన పేరును పరిశీలించాలని యర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ని, వైవీ నారాయణరెడ్డి కోరారు. పార్టీలో యువతరాన్ని ప్రోత్సాహించడంతో పాటు కొత్త వారికి కూడా అవకాశం కల్పించాలని ఎమ్మెల్యేకు వివరించారు. పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం పనిచేసే నాలాంటి సామాన్య కార్యకర్తలకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మీ పేరును కూడా పరిగణన లోకి తీసుకుంటానని హామీ ఇచ్చారని నారాయణరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో పెద్దార వీడు జడ్పీటీసీ యేర్వ చలమారెడ్డి కూడా ఉన్నారు.





# అన్ని తరాలకు స్ఫూర్తి ప్రధాత మాజీ ప్రధాని స్వర్గీయ వాజ్ పాయి

**- బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి**

(అగ్ని ప్రతినిధి, విజయవాడ)

భారతదేశ అత్యుత్తమ ప్రధానమంత్రుల్లో ఒకరిగా, సుపరిపాలనకు ఆద్యులు, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి ఒకరని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. రేపు వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా విలేకరులతో మాట్లాడిన ఏలూరి.. వాజ్‌పేయి గొప్ప పరిపాలకుడే కాకుండా గొప్ప వక్త అని కొనియాడారు.. వాజ్‌పేయి జన్మదినమైన డిసెంబర్ 25న 'సుపరిపాలన దినోత్సవం'గా జరుపుకోవడం మనందరి బాధ్యత అన్నారు. మూడుసార్లు అధికారంలోకి వచ్చిన వాజ్‌పేయి ప్రభుత్వం సుస్థిర పాలనను అందించడమే కాకుండా.. అనేక సంస్కరణలను చేపట్టారని.. విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించారని గుర్తుచేశారు. అలాగే జాతీయ రహదారుల అభివృద్ధిపై వాజ్‌పేయి ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు.. వాజ్‌పేయి హయాంలోనే భారత్, అమెరికా మధ్య దౌత్య, వాణిజ్య సంబంధాలు బలోపేతం కావడం మొదలైందన్న ఆయన.. ప్రస్తుతం నరేంద్ర మోదీ ఆ సంబంధాలను ఇంకా బలోపేతం చేశారని చెప్పారు. పాకిస్థాన్‌కు స్నేహ హస్తం అందిస్తూనే, తేడా వస్తే అదే పాకిస్థాన్‌తో కార్గిల్ యుద్ధం చేశారని గుర్తు చేశారు. వాజ్‌పేయి తన జీవితాంతం దేశాభివృద్ధిని వేగవంతం చేసేందుకు కృషి చేశారని ఏలూరి అన్నారు. ఆయన సాటిలేని వ్యక్తిత్వం, ప్రతి తరానికి స్ఫూర్తినిస్తుందని తెలిపారు. అటల్ బిహారీ వాజ్ పేయి స్ఫూర్తితో దేశ ప్రజలకునీతివంతమైన, సమర్థవంతమైన, ఆదర్శవంతమైన పాలనను నరేంద్ర మోదీ ప్రభుత్వం అందిస్తోందని చెప్పిన రామచంద్రారెడ్డి, వాజ్ పేయి ఆశయ సాధన కోసం తామంతా పనిచేస్తామని చెప్పారు.

# కమలా హైస్కూల్లో క్రిస్మస్ వేడుకలు




అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 23):

పట్టణం లోని కమలా హైస్కూల్లో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా పాఠశాల కరస్పాండెంట్ పి.పవన్ కుమార్, అకడమిక్ డైరెక్టర్ పి.సిందుజా హాజరయ్యారు. పవన్ కుమార్ మాట్లాడుతూ క్రిస్టమస్ ప్రాముఖ్యతను, జీసస్ యొక్క సేవలను గురించి వివరించారు. విద్యార్థి విద్యార్థులు శాంటా వేషధారణలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ డా.స్వరూప్ రంజన్ విద్యార్థినీ విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియ జేశారు.



# ఫార్మర్ చార్ట్ అప్లికేషన్స్ పై అవగాహన సదస్సు




అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 23):

రైతు పంట సాగు విధానము లో మెళకువలు తెలుసు కోవడం కోసం ఆన్లైన్ యాప్ పై సిబ్బంది కి అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. పట్టణంలోని వెలుగు కార్యాలయం లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

డిజిటల్ గ్రీన్స్ సంస్థ అభివృద్ధి చేసిన రైతు పంట సాగు విధానంలో మెలకువలు తెలుసు కోవడం కోసం, ఆన్లైన్ యాప్, ఫార్మర్.చాట్ అప్లికేషన్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ యాప్ ద్వారా అన్ని పంటల సాగు పద్ధతులు, వాతావరణ సమాచారం మరియు మార్కెట్ ధరలు తెలుసుకోవచ్చు అని అధికారులు తెలిపారు. ఈ యాప్ వచనం (టైపింగ్), వాయిస్ మరియు ఫోటో ద్వారా కూడా సమాచారం తెలుసుకోవచ్చని ,రైతు ఫోటో పంపి ఆ పంటలో ఏమైనా తెగులు, పురుగు లేదా పోషకాల లోపం ఉందా అనేది తెలుసుకోవచ్చు అని తెలిపారు.పంట సలహాలు, రసాయన మరియు ప్రకృతి సాగు పద్ధతులు కూడా తెలుసుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరూ సిబ్బంది తప్పనిసరిగా ఈ యాప్ ఇన్స్టాల్ చేసుకోవడం, రైతు సేవా కేంద్ర సిబ్బంది వారి పరిధిలోని రైతులందరూ ఈ యాప్ ఇన్స్టాల్ చేసుకుని ఉపయోగించుకునే విధంగా చేయాలని సూచించారు.ఈ శిక్షణా కార్యక్రమానికిడిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి కమలాకర్,ఉద్యాన అధికారులు, రమేష్, శ్వేత,మండల వ్యవసాయ అధికారులు బుజ్జి బాయి, వెంకటేశ్వర్లు లక్ష్మీనారాయణ, సాంకేతిక వ్యవసాయ అధికారి చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

# షారోను ప్రార్థన మందిరం నందు ఘనంగా





## సెమీ క్రిస్మస్ వేడుకలు

అగ్ని న్యూస్,తర్లుపాడు(డిసెంబర్ 23):

మండల కేంద్రం తర్లుపాడు గ్రామం లో గల షారోను ప్రార్ధన మందిరం నందు సంఘ కాపరులు కందుల రవి, కందుల అనిల్, కందుల కిరణ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల నేపథ్యంలో చర్చిని శోభాయమానంగా అలంకరించారు.క్రైస్తవులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఫాస్టర్ కందుల ఇశ్రాయేల్, పాస్టర్ ప్రభుదాస్ లోకరక్షకుడు యేసుక్రీస్తు గురించి వాక్య సందేశం అందించారు. అనంతరం ఏసుక్రీస్తును ఆరాధిస్తూ ప్రార్థనలు, గీతాలాపనలు చేశారు. క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో పి జాన్ బనియన్ క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)